# నా ఉదయకాల తీర్మానము

నా ఉదయకాల తలంపులు, కోరిక ఏమనగా యెహోవ నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును? రక్షణపాత్రను చేతపుచ్చుకొని యెహోవ నామమున ప్రార్థన చేసెదను, యెహోవాకు నా మ్రొక్కుబళ్ళు చెల్లించెదను ఆయన ప్రజలందరి యెదుటనే చెల్లింతును. (కీర్తన 116:12-14)

బల్యర్పణ చేత నాతో నిబంధన చేసుకొనిన నా భక్తులను నా యొద్దకు సమకూర్చుడి (కీర్తన 50:5) అను దైవిక పిలుపును జ్ఞాపకము చేసుకొని నేను తీసుకొనిన తీర్మానమేమనగా, నన్ను నడిపించుచున్న దేవుని కృపద్వారా పరిశుద్ధుడనైన నేను నా మ్రొక్కుబళ్ళను నెరవేర్చి పరలోక రక్షణను నా రక్షకునితో స్వతంత్రించుకొనుటకు శరీరమును, శరీరేచ్ఛలను త్యాగము చేసెదనియు, నేను అందరితో వినయముగాను, యధార్థముగాను వుండుటకు ప్రయత్నించెదననియు, నేను నా స్వంత కోరికలను, ఘనతను వెదకక దేవుని చిత్తమును నెరవేర్చుచు, ఆయనకు ఘనత చెల్లింతును.

నేను దేవుని నా పెదవులతో జాగ్రత్తగా ఘనపరచెదననియు, నా మాటలు అందరికి తైలముగాను, ఆశీర్వాదముగాను వుండునట్లు ప్రయత్నించెదను. నేను దేవునికి, సత్యమునకు, సహోదరులందరికి గొప్పకార్యములు మాత్రమే కాక చిన్న కార్యముల యందు కూడా నమ్మకముగా వుండులాగున ప్రయత్నించెదను. దేవుని కాపుదలలో నాయొక్క గొప్ప మేలుల కొరకు అన్ని ఆశలను, ఇచ్ఛలను తొలగించే దైవిక కృపయందు నమ్మకముంచెదను.

నేను పవిత్ర హృదయము గలవానిగా మాత్రమే నడచుకొనక, మనోవిచారము, అసంతృప్తి, సొమ్మసిల్లుట మొదలగునవి పూర్తిగా ద్వేషించెదను, నా జీవితములో దేవుని దైవిక కృప వలన అనుమతించబడిన వాటినిమిత్తము సణుగను, నిరుత్సాహపడను.

"ఎందుకనగా...ఏమి జరిగినా దేవుని యందు దృఢమైన విశ్వాసమును, నిరీక్షణ నాకున్నది"

**R 5165:3,6; 5727:6**